క్లుప్తంగా

పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు



మహేశ్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

యాచారం: నూతన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ మండల నాయకులు సోమవారం గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు గెలిచేలా కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు సూచించినట్లు నేతలు పేర్కొన్నారు. ఆయనను కలిసిన వారిలో పార్టీ సీనియర్ నాయకురాలు అమృతసాగర్, మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతినాయక్, నాయకులు కేసరిసాగర్, శ్రీనువాస్‌నాయక్‌లు ఉన్నారు.

మల్‌రెడ్డి రాంరెడ్డికి..



రాంరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ శ్రేణులు

యాచారం: రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని సోమవారం పలువురు కాంగ్రెస్ నేతలు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల పరిధి గ్రామాల రోడ్లును మరమ్మతు చేయించాలని కోరుతూ వినతి ప్రతం అందజేశారు. దీనికి స్పందించిన మల్‌రెడ్డి, రహదారుల మరమ్మతులకు కావాల్సిన నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నేతలు పేర్కొన్నారు. ఇందులో ఎంపీపీ జి.రామకృష్ణ యాదవ్, నాయకులు గౌర వెంకటేశ్, బాసాని బుచ్చిరెడ్డి, గిరిమోని రవీందర్, రెడ్డి సుధీర్‌రెడ్డి ఉన్నారు.

పరిశుభ్రతపై అవగాహన తప్పనిసరి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

తలకొండపల్లి: పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఎంపీఓ రఘు అన్నారు. సోమవారం గట్టుప్పలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి వెల్జాల్ గ్రామంలో, డాక్టర్ సైదమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ నిర్వహించారు. ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు, ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెఈఓ ఆంజనేయులు, హెల్త్ అసిస్టెంట్ మల్లయ్య, ఏఎన్ఎంలు సుజాత, సువర్ణ, కార్యదర్శులు శరత్, మహేందర్, శ్రీనివాస్, ఎంపీఓ రఘు, ఆశ కార్యకర్తలు కవిత, సరస్వతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి



సభ్యత్వాలు అందజేస్తున్న కౌన్సిలర్ లక్ష్మణ్

ఆమనగల్లు: పట్టణంలోని 15వ వార్డులో సోమవారం కౌన్సిలర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ సభ్యత్వాలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమనారు. కార్యక్రమంలో నాయకులు దండు శ్రీను, గోరటి నర్సింహ్మా, రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ రికార్డులు స్వాధీనం

తుక్కుగూడ: మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామ పంచాయతీని విలీనం చేస్తూ కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో జీపీ రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుంచి ఈ గ్రామ బాధ్యతలు మున్సిపాలిటీ చూస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందాలనే ఆలోచనతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందులో ఎంపీడీఓ పి.శైలజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్, కమిషనర్ బి.వెంకట్రామ్, మేనేజర్ పర్వతాలు, వైస్ చైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, ఏఈ కె.భార్గవ్‌రెడ్డి, నాయకులు సుధాకర్ ఉన్నారు.

మరమ్మతులు పట్టవా?

- కూడలిలో కూలిన డ్రైనేజీ పైకప్పు
- మూడు నెలలైనా చర్యలు శూన్యం
- పరిశీలించి పరిష్కారం చూపని నేతలు



కుంగిన డ్రైనేజీ పైకప్పు

కడ్తాల్: రద్దీగా ఉండే కూడలిలో డ్రైనేజీ పైకప్పు కుంగింది. మరో రెండు చోట్ల పూర్తిగా పగిలి ప్రమాదకరంగా మారింది. అయినా పట్టించుకునే నాథుడే లేడని ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మార్గం గుండా షాద్‌నగర్, తలకొండపల్లి, మిడ్జిల్, జడ్చర్ల, బాలానగర్ తదితర ప్రాంతాలకు అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, రాత్రి వేళ ఏదైనా వాహనం గుంతలో దిగబడితే ఆస్తినష్టంతో ప్రాణ నష్టం తప్పదని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు.

వర్షం నీరు వెళ్లేందుకు..

శ్రీశైలం– హైదరాబాద్ జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా సుమారు ఏడేళ్ల క్రితం రోడ్డుకు ఇరువైపులా వర్షం నీరు వెళ్లేందుకు రెండు కిలో మీటర్ల మేర డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని తలకొండపల్లి కూడలి మీదుగా డ్రైనేజీ లైన్ తీశారు. అయితే దీని మీదుగానే షాద్‌నగర్, తలకొండపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే రహదారి ఉంది. నిత్యం భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.

ఎమ్మెల్యే చెప్పినా..



పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి(ఫైల్)

కూలిన డ్రైనేజీ పై కప్పును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 15రోజుల క్రితం పరిశీలించారు. అనంతరం డ్రైనేజీకి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అయినప్పటికీ.. డ్రైనేజీ ఎలాంటి మరమ్మతులకు నోచుకోలేదు. ఓ ప్రజాప్రతినిధి చెప్పినా.. పనులు చేపట్టకపోవడం అధికారుల ఉదాసీనతకు అద్దంపడుతోంది.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు, అధికారులు

తలకొండపల్లి: సమతుల్యమైన పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడీపీఓ శాంతిరేఖ అన్నారు. సోమవారం మండల పరిధి వెల్జాల్‌లో 3వ అంగన్‌వాడీ కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పోషకాహారం గురించి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పోషకాహారాన్ని బాలింతలు, గర్భిణులు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు పోషకాహారం అందిస్తేనే సరైన ఎదుగుదల ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని బాలింతలు, గర్భిణీలు, తల్లులు, కిషోర బాలికలు చేత ప్రతిజ్ఞ చేయించారు. 1,2 కేంద్రాల్లో పోషణ మాసం నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రఘు, డాక్టర్ సైదమ్మ, సూపర్‌వైజర్ తిరుమల, హెచ్ఈఓ ఆంజనేయులు, సెక్రటరీ శరత్ అంగన్‌వాడీ టీచర్లు నస్రీన్ బేగం, వసంతలక్ష్మి, భూషణమ్మ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ ఆదిబట్ల మున్సిపాలిటీ కన్వీనర్ తులసిగారి నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కార్మికులు, సిబ్బందితో కలిసి పుర కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడారు. వేతనాలు అందక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనులు చేసే కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. పనికి తగిన వేతనంతో పాటు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఇందులో సీఐటీయూ జిల్లా నాయకులు కిషన్, బుగ్గరాములు, ఎల్లేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారికి కానుకగా తొలి వేతనం

మొక్కు చెల్లించుకున్న భక్తురాలు



ఆలయ ఫౌండర్‌కు చెక్కు అందజేస్తున్న శిరీష, ఆమె కుటుంబ సభ్యులు

యాచారం: చదువుల తల్లికి తన మొదటి నెల వేతనాన్ని కానుకగా సమర్పించి ఓ భక్తురాలు మొక్కులు చెల్లించుకుంది. యాచారం గ్రామానికి చెందిన తడకమళ్ల శిరీషకు గురుకుల పాఠశాలలో టీజీటీ ఉద్యోగం వచ్చింది. ఈ నేపథ్యంలో ఆమె సకుటుంబ సమేతంగా సోమవారం నందివనపర్తి గ్రామంలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి కానుకగా.. ఆలయ ఫౌండర్ వెంకట్‌రెడ్డికి రూ.53,299 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ.. అమ్మవారి దయతోనే ఉద్యోగం సాధించినట్లు చెప్పారు. గుడి నిర్మాణంలో భాగస్వామ్యం కావడం కోసం తన మొదటి నెల జీతాన్ని విరాళంగా ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ సభ్యులు రాఘవేంద్రశర్మ, కొండూరి రామనాథం తదితరులు పాల్గొన్నారు.

నేడు వైద్య, రక్తదాన శిబిరాలు

తలకొండపల్లి: మండల పరిధి లింగరావుపల్లిలో కొత్త శంకరయ్య జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి సౌజన్యంతో మంగళవారం వైద్య శిబిరం, తలకొండపల్లి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి సోమవారం తెలిపారు. వైద్య శిబిరంలో హైదరాబాద్ యశోద ఆస్పత్రి వైద్యులతో వైద్య పరీక్షలు చేయించనున్నట్లు పేర్కొన్నారు. యువత రక్తదానం చేయాలని సూచించారు.

చదువుతోనే బంగారు భవిష్యత్తు

ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

యాచారం: పాఠశాల విద్య ఎంతో విలువైనది, కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సోమవారం ఆయన స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. మొక్కలు పెంచాలని, పరిశుభ్రత పాటించాలని, స్వచ్ఛమైన నీరు తాగాలని బాలికలకు సూచించారు. నోటు పుస్తకాలు అందజేశారు. అనంతరం సీహెచ్‌సీ వైద్యులు విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

అభివృద్ధికి నిధులు ఇవ్వండి

ఆరోగ్యశాఖ మంత్రికి నాయకుల వినతి



మంత్రిని కలిసిన శ్రీశైలం తదితరులు

తలకొండపల్లి: మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కొందరు నేతలతో కలిసి ఆయన వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో అండర్ డ్రైనేజీలు, మురుగు కాల్వలు, తాగునీటి సౌకర్యం, కమ్యూనిటీ భవనాలు, లింక్ రోడ్లకు బీటీ సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలు శిథిలావస్థకు చేరాయని, నూతన భవనాలు మంజూరు చేయాలన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి.. ప్రజాశ్రేయస్సు దృష్ట్యా అవసరమైన నిధులు మంజూరు చేయించి, తలకొండపల్లి మండల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు. ఇందులో భిక్షపతి, రాజమోని శంకర్, సత్యం పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

వైద్యులకు సూచించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం ఆయన చేవెళ్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆస్పత్రిని తనిఖీ చేశారు. అక్కడి రోగులతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. సీహెచ్‌సీలోని వైద్యుల, సిబ్బంది రిజిస్టార్‌లను పరిశీలించారు. వైద్య సిబ్బంది గురించి ఆరా తీశారు. రాని వారి గురించి ఫోన్‌లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోగులకు సక్రమంగా మందులు ఇవ్వడం లేదని తెలిసిందని సిబ్బందిని ప్రశ్నించగా.. ఇండెంట్ పంపించినట్లు వారు తెలిపారు. సిబ్బంది అందుబాటులో ఉండి, రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. అవసరమైన ఔషధాలు ఇవ్వాలని చెప్పారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, నాయకులు ఎం.కృష్ణారెడ్డి, పెంటయ్యగౌడ్, సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, వైద్యులు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం

తలకొండపల్లి: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ అన్నారు. సోమవారం మండల పరిధి మాదాయిపల్లిలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు అఖిల్, అనిల్ నేతృత్వంలో.. హైదరాబాద్ కామినేని ఆస్పత్రి, ఆమనగల్లు లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 225 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు బుచ్చిబాబు, సత్యంగౌడ్, శ్రీశైలం, మాజీ సర్పంచ్ హైమావతి, రామస్వామి, మాజీ ఉప సర్పంచ్ జయమ్మ, శ్రీనివాస్, గౌరయ్య, తిరుపతయ్య, శేఖర్, పెంటయ్య, యాదయ్య, శ్రీను, సాయిలు, అఖిల్, శ్రీశైలం, వినోద్, కుమార్, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



మొక్క నాటి నీరు పోస్తున్న చైర్ పర్సన్ స్రవంతి, వైస్ చైర్ పర్సన్ మంగ

ఇబ్రహీంపట్నం: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్‌పర్సన్ బి.మంగ అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం వారు పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బందితో కలిసి చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతిజ్ఞ చేయించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో కార్యదర్శి సంతోష్‌తో కలిసి రైతులతో సమీక్ష నిర్వహించారు.

అవగాహన కలిగేట్లు.. విద్యార్థుల ఓటింగ్



ఎన్నికైన విద్యార్థి కమిటీని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

మోడల్ స్కూల్‌లో విద్యార్థి కమిటీలకు ఎన్నికలు

కందుకూరు: మండల పరిధి నేదునూరు మోడల్ స్కూల్‌లో విద్యార్థి కమిటీకి ప్రిన్సిపాల్ విష్ణుప్రియ ఆధ్వర్యంలో సోమవారం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక నైపుణ్యాల పెంపు కోసం, విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం నామినేషన్ వేసిన విద్యార్థులు తోటి వారిని ఆకర్షించేలా హామీ లు, ఉపన్యాసాలు ఇచ్చారు. అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన ఎన్నికల్లో 19 మంది పోటీలో నిలబడగా.. 571 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్కూల్ లీడర్‌గా అక్షయ దీవెన, వైస్ లీడర్‌గా అరవింద్‌రెడ్డి, స్పోర్ట్స్ కమిటీ కెప్టెన్‌గా సీహెచ్ నవీన్, వైస్ కెప్టెన్‌గా దిలీప్, కల్చరర్ కెప్టెన్‌గా ప్రణయ్, హరితహారం స్వచ్ఛభారత్ కెప్టెన్‌గా భార్గవి, డిసిప్లేన్ కెప్టెన్‌గా కీర్తన, స్టెమ్ (సైన్స్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మాథమెటిక్స్) కెప్టెన్ మాళవిక గెలుపొందారు. గెలిచిన వారిని ప్రిన్సిపాల్ అభినందించారు.

ఆరుబయట చెత్త వేయొద్దు

తుక్కుగూడ: మున్సిపాలిటీ ప్రజలు చెత్త ఆరుబయట వేయకుండా సిబ్బందికి అప్పగించాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ సూచించారు. సోమవారం స్వచ్ఛత హీ సేవ–2024 కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలన్నారు. ఆరుబయట చెత్తవేయడం ద్వారా దోమలు, ఈగలు సంఖ్య పెరిగి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి ముందుకు వచ్చే చెత్త వాహనాల్లోనే చెత్త వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ పేరు మార్పు తగదు

ఆమనగల్లు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయ పేరును మార్చవద్దని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ వీరబొమ్మ రామ్ మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. శ్రీరాములు తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని నిరాహార దీక్ష చేశారని గుర్తుచేశారు. అలాంటి నాయకులను భాషోద్యమ నాయకులుగా చూడలే తప్ప, రాజకీయ నాయకుడిగా చూడడం తగదన్నారు. ప్రభుత్వ నిర్ణయం మంచిది కాదని, భాషాభిమానుల మనోభావాలను గాయపరుస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరాలోచించాలని కోరారు.

జీపీ కార్మికులకు వైద్య పరీక్షలు



కార్మికులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ఆమనగల్లు: స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా జీపీ కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్యులు నరేందర్, నాగరాజులు పలువురు కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీడీఓ కుసుమ మాధురి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ వినోద, వైద్య సిబ్బంది తిరుపతి రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై అవగాహన

కందుకూరు: మిషన్ భగీరథ పథకంలో భాగంగా తాగునీటి సరఫరా, నాణ్యత, పైప్‌లైన్లు, మోటార్లు, చేతి పంపుల మరమ్మతులపై అధికారులు సోమవారం మండల పరిషత్ సమావేశ హాల్‌లో వాటర్ మెన్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పై అధికారుల ఆదేశాల మేరకు వాటర్‌మెన్‌లకు చేతి పంపులు, మోటార్ల మరమ్మతులు, పైప్‌లైన్ల లీకేజీలు, మరమ్మతులు, సరఫరాలో నాణ్యత తదితర అంశాలపై నాలుగురోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా మొదటిరోజు డీఈఈ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేతి పంపులపై శిక్షణ కల్పించారు. ఎంపీడీఓ సరిత, ఏఈలు శారద, కార్తీక్ పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేస్తే సహించం

- అభివృద్ధిని చూసి ఓర్వని బీఆర్ఎస్ నేతలు
- డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి
- కేటీఆర్, సంతోష్‌రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



కేటీఆర్, సంతోష్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్: అభివృద్ధి చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలపై మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సంతోష్‌రెడ్డిలు అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ.. కాంగ్రెస్ శ్రేణులు సోమవారం శ్రీశైలం– హైదరాబాద్ జాతీయ రహదారిపై నిరసన వ్యక్తంచేశారు. కేటీఆర్, సంతోష్‌రెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా గూడూరు మాట్లాడుతూ.. వెనుకబడిన దక్షిణ తెలంగాణను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్, గ్రీన్‌ఫీల్డ్ రహదారుల నిర్మాణంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుంటే.. ప్రతిపక్ష నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వారి వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

మునిగిపోయే నావ బీఆర్ఎస్

ఫోర్త్ సిటీ ఏర్పాటులో భాగంగా కొన్ని మార్పులు చేర్పులు చేసినంత మాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడం సిగ్గుచేటని గూడూరు శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం దక్షిణ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదని, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాలను మాత్రమే అభివృద్ధి చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావలాంటిదని, ప్రజలంతా ఆ పార్టీని మరిచి పోయారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, లక్ష్మయ్య, జహంగీర్‌అలీ, రామకృష్ణ, అశోక్, రాంచందర్ నాయక్, మల్లేశ్‌గౌడ్, యాదయ్యగౌడ్, సత్యం, బుచ్చయ్య, భిక్షపతి, కృష్ణ, నరేశ్, శేఖర్‌గౌడ్, రాజేశ్, షాబుద్దీన్, భానుకిరణ్, రవి, రాజేందర్‌గౌడ్, యాదయ్య, విజయ్, ఇమ్రాన్‌బాబా, మహేశ్, దర్శన్, వంశీ తదితరులు ఉన్నారు.